



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 256 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 23 మే 2025 వెల : 5/-రూ॥


VOLUME :11 ISSUE : 256 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 23 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఎడిటర్ వ్యూ

# పాక్ లో తిరగబడుతున్న జనం.. నీటి కోసం రోడ్డెక్కిన పౌరులు

పాక్ ప్రజలు తిరగబడుతున్నారు. సింధూ జలాలను భారత్ నిలిపివేయడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. చివరకు మంత్రి నివాసాన్నికూడా ప్రజలు తగులబెట్టే పరిస్థితికి వచ్చారు. ఆర్మీని కూడా చితక్కొడుతున్న పౌరుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సింధూ జలాల కోసం సింధూ ప్రావిన్స్ లో జనం తిరగబడుతున్నారు. పహాల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తో భారత్ దాడులు నిర్వహించింది. ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టింది. వంద మంది వరకూ ఉగ్రవాదులను హతమార్చింది. అయినా పాక్ మాత్రం కవ్వింపు చర్యలకు దిగడంతో పాక్ సైనిక స్థావరాలు, ఎయిర్ బేస్ లపై కూడా దాడులకు దిగింది.

**సింధూ జలాలను...**

మరొకవైపు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. జలాలను నిలిపివేసింది. సింధూనది భారత్, పాక్ లమ మధ్య విస్తరించి ఉంది. సింధూ నదితో పాటు దాని ఉప నదులు భారత్ మీదుగా పాక్ కు వెళ్లాల్సి ఉంటుంది. సాగునీటికి, తాగునీటికి పాక్ ప్రజలు ప్రధానంగా సింధూ ప్రావిన్స్ లో ఉన్న ప్రజలు ఉపయోగించుకుంటారు. 1960 సెప్టంబరు 19వ తేదీన అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నాటి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూభ్ ఖాన్ ల మధ్య ఒప్పందం కుదిరింది. సింధూ జలాలను నిలిపివేయడంతో పాక్ లో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో పాటు నిత్యవాసరాల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి.

**దాడులకు దిగుతూ...**

భారత్ –పాక్ డీజీఎంఏల మధ్య జరిగిన చర్చల్లోనూ పాక్ సింధూ జలాలను పునరుద్ధరించాలని కోరింది. అయితే భారత్ మాత్రం ఇందుకు అంగీకరించలేదు. ఉగ్రవాదులను తమకు అప్పగించాలని భారత్ ప్రధాన డిమాండ్ పెట్టింది. ఈ రెండు ఒకదానికి ఒకటి మెలికపడటంతో సింధూ జలాలు నిలిచిపోవడంతో పాకిస్తాన్ లోని సింధూ ప్రావిన్స్ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి నివాసంపై దాడులకు దిగారు. ఆ నివాసానికి నిప్పంటించినట్లు వార్తలు వస్తునాయి. సైనికులను కూడా తరిమి కొడుతున్న పౌరుల దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింధూ జలాలను నిలిపివేయడంతో పాక్ లోని సింధూ ప్రావిన్స్ లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పాక్ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా పరిస్థితులు తయారయ్యాయి. సింధ్ ప్రావిన్స్‌లో హింస చెలరేగింది. సింధ్ హోంమంత్రి జియా ఉల్ హసన్ ఇంటిపై దాడులు జరిగాయి. హోంమంత్రి ఇంటిని తగలబెట్టిన ఆందోళనకారులు అడ్డుకునేందుకు పోలీసుల యత్నించారు. పోలీసులపైనా ఆందోళనకారులు దాడికి దిగారు. పోలీసుల కాల్పుల్లో ఆందోళనకారుడు మృతి చెందారు.

# పాక్ లో మంత్రి ఇంటిని తగలబెట్టిన నిరసనకారులు..

**సింధు జలాల మళ్లింపుపై సింధ్ ప్రావిన్స్ లో ఆందోళనలు**
**పలు వాహనాలకు నిప్పు, జాతీయ రహదారి దిగ్బంధం**
**పోలీసుల లాఠీచార్జ్, కాల్పులతో ఇద్దరు మృతి**
**ఆగ్రహంతో విధ్వంసం సృష్టించిన ఆందోళనకారులు**

పాకిస్థాన్ లో సింధు జలాల మళ్లింపుపై రైతులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు జాతీయ రహదారిని దిగ్బంధించడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఆందోళనకారులు మరణించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులు పోలీసులపై దాడి చేశారు. గాయాలపాలైన వారినీ వదలకుండా ఆసుపత్రిలోకి వెళ్లి మరీ చేయిచేసుకున్నారు. లాఠీచార్జికి, కాల్పులకు ఆదేశాలిచ్చారనే అనుమానంతో నౌషేరో ఫిరోజ్ జిల్లాలోని మోరో తాలూకాలో ఉన్న సింధ్ హోంమంత్రి జియావుల్ హసన్ లాంజర్ ఇంటిపై ఆందోళనకారులు దాడిచేసి విధ్వంసం సృష్టించారు. అనంతరం హోంమంత్రి నివాసానికి నిప్పు పెట్టారు.

**ట్రక్కులు లూటీ..**



ఈ హింసాత్మక ఘటనల్లో ఆందోళనకారులు పలు ట్రక్కులను లూటీ చేసి, ఒక ఆయిల్ ట్యాంకర్‌తో సహా కనీసం మూడు వాహనాలకు నిప్పుపెట్టారు. యూరియా బస్తాలతో వెళ్తున్న ఓ ట్రక్కు నుంచి బస్తాలను కిందకు విసిరేయగా, కొందరు వాటిని తీసుకెళ్లారు. పెట్రోల్ పంపు కార్యాలయంపై దాడి చేసి నగదు దోచుకున్నారని, పోలీసులపై కర్రలతో దాడి చేశారని స్థానిక మీడియా తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు నిరసనకారులు మృతి చెందగా, పలువురు ఆందోళనకారులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడ్డారు. జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. శాంతిభద్రతల పునరుద్ధరణకు నవాబ్‌షా, సుక్కూర్ నుంచి అదనపు పోలీసు బలగాలను ఘటనా స్థలానికి తరలించారు.

**నిరసనలకు కారణం ఇదే..**

సింధ్ రాష్ట్రంలో తాగు, సాగు నీటికి సింధు నదీ జలాలే ప్రధాన ఆధారం. ఇటీవల నది ప్రవాహం తగ్గడంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి నెలకొంది. ఇదే సమయంలో పంజాబ్ రాష్ట్ర తాగునీటి అవసరాలను తీర్చేందుకు సింధు జలాలను మళ్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఆరు కెనాల్ లను నిర్మించాలని తలపెట్టింది. దీంతో సింధ్ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సింధు జలాలను మళ్లిస్తే తాము తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తుందని, తమ పంట పొలాలు బీడువారుతాయని అభ్యంతరం తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం కెనాల్ నిర్మాణంపై వెనక్కి తగ్గకపోవడంతో ప్రజలు ఆందోళనలకు దిగారు.

# చంద్రబాబు ఏడాది పాలనపై జగన్ సంచలన ఆరోపణలు

- **ఏడాది కాలంలోనే చంద్రబాబు రూ.1.37 లక్షల కోట్ల అప్పు చేశారన్న జగన్**
- **రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, సంక్షేమం కనుమరుగని విమర్శ**
- **లిక్కర్, ఇసుక, మైనింగ్‌లో భారీగా మాఫియా నడుస్తోందని వ్యాఖ్య**
- **విద్యుత్ కొనుగోళ్లలోనూ పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపణ**



తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

**సంక్షేమం గాలికి.. అటకెక్కిన అభివృద్ధి**

ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మోసాలతో నింపేశారని జగన్ విమర్శించారు. "కాగ్ నివేదికను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు, సంక్షేమం ఊసే లేదు. ఈ సంవత్సర కాలంలో పెట్టుబడులు తగ్గాయి, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా బాబు అనుకూల గజదొంగల జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు. తమ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి పరిపాలన అందించామని జగన్ గుర్తుచేశారు.

**అప్పుల కుప్పగా మార్చారు**

చంద్రబాబును 'అప్పుల సమ్రాట్' గా అభివర్ణించిన జగన్.. కేవలం 12 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని ఆరోపించారు. "కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 13.76 శాతం పెరుగుదల కనిపిస్తే, రాష్ట్ర రెవెన్యూలో కేవలం 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉంది. మా ఐదేళ్ల పాలనలో రూ. 3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం 12 నెలల్లోనే రూ. 1,37,546 కోట్ల అప్పు చేశారు. మేము ఐదేళ్లలో చేసిన అప్పును చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారు. అప్పులు తేవడంలోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మీడియాపై ధ్వజం**

కొన్ని మీడియా సంస్థల తీరుపై జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి ఒక మాఫియాలా తయారయ్యాయి. సెకీకి సన్మానం అంటూ ఈనాడు నా ఫోటోతో ఒక కథనం ప్రచురించింది. వాస్తవానికి 2021 డిసెంబర్‌లో ఏపీతో సెకీ ఒప్పందం జరిగితే, ఆ తర్వాత రెండేళ్లకు సెకీ చైర్మన్ నియామకం జరిగింది. కానీ, ఈనాడు తప్పుడు కథనాలు రాస్తోంది. ఈనాడు పేపర్‌ను టాయిలెట్ పేపర్‌కు ఎక్కువ, టిష్యూ పేపర్‌కు తక్కువగా చూడాలి. 'దున్నపోతు ఈనితే.. దూడను కట్టేసినట్లు' ఉంది ఈనాడు తీరు. మీడియా అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.


**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. "మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4 గంటల పీక్ అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ. 4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ. 2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది" అని ఆయన వివరించారు. ఉర్సా అనే సంస్థకు బిడ్ లేకుండా రూ. 2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమ యుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.




పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# ప్రభుత్వ నిబంధనల మేరకే రేషన్ పంపిణీ జరగాలి..!




**కడప, పెన్ పవర్ మే 22 :** ప్రభుత్వ నిబంధనలకు లోబడి.. రేషన్ సరుకులను వినియోగదారులకు సరఫరా చేయాలని, ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని జేసీ అదితిసింగ్ రేషన్ షాపు డీలర్లకు సూచించారు. జూన్ 1 వ తేదీ నుంచి ప్రజాపంపిణీ విధానము ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువులను ఎఫ్.పి. షాపుల (చౌక దుకాణాల)ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందనే అంశంపై.. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లాలోని డీలర్లలతో జేసీ అదితిసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఇక నుండి ప్రతి నెల 1 వతేదీ నుండి 15 వతేదీ వరకు ప్రతి రోజు ప్రభుత్వం వారు నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఎఫ్.పి. షాప్ నెం. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా డిస్ప్లే చేయాలన్నారు. 65 సంవత్సరాలు పైన బడిన వారికి , దివ్యంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎఫ్.పి. షాపుల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఎంతమందికి సరుకులు సరఫరా చేస్తున్నారు అనే అంశాన్ని.. ప్రతి రేషన్ డీలర్ షాపులో ఫోటోలతో సహా రికార్డ్ చేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం

## సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి ప్రారంభించిన మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



**సూళ్లూరుపేట పెన్ పవర్ మే 22 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా చేతుల మీదుగా వర్చువల్‌గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం ఉదయం ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా సూళ్లూరుపేట రైల్వే స్టేషను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పెమ్మసాని పరిశీలించారు. స్టేషన్లో ఆధునీకరించిన సౌకర్యాలపై ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి చేసిన పనులపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్, కేంద్ర ప్రభుత్వ నిధులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ చొరవ గురించి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన వైద్యురాలు, సూళ్లూరుపేట తొలి శాసన సభ్యురాలు వైసిపి విజయపరంపరను బద్దలు కొడుతూ సుమారు 30 వేల మెజారిటీతో నెలవల విజయశ్రీ గెలుపొందారన్నారు. అంతరిక్ష ప్రయోగాలకు అతి చేరువగా ఉన్న ఆధ్యాత్మిక కేంద్రానికి నడిబొడ్డున.. పక్షుల పర్యాటక కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సూళ్లూరుపేట ప్రాంత ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. రైల్వే స్టేషన్లు అనేవి బ్రిటిష్ కాలంలో కేవలం మ్యాపుల్లో మాత్రమే కనపడేవి. కానీ నేటి రైల్వేస్టేషన్లు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతాన్ని అనుసంధానం చేస్తున్నాయి. నేను కూడా చిన్నతనంలో రైళ్లలో ప్రయాణించినప్పుడు కూర్చోవడానికి సరిగ్గా సీటింగ్ ఉండేవి కావన్నారు. టాయిలెట్స్ ఉపయోగించడానికి వీలు లేకుండా ఉండేవని, ఇలాంటి పరిస్థితి నుంచి





భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలనే లక్ష్యంతో, బస్టాండ్‌కు కానీ, ఎయిర్‌పోర్ట్‌కు కానీ వెళ్లినా సరే ప్రజలకు, ప్రయాణికులకు ఒక అద్భుతమైన అనుభూతి కలిగేలా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయమే ఈ అమృత్ భారత్ స్టేషన్‌కు శ్రీకారం చుట్టింది. మోదీ దూర దృష్టిలో భాగంగా వందే భారత్ ట్రైన్‌లను కూడా భారత దేశంలో అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఇప్పుడు అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ముందుకు తీసుకువచ్చి 13000 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నేడు 103 రైల్వే స్టేషన్లను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఒక సూళ్లూరుపేటలోనే సుమారు రూ. 14.50 కోట్ల వ్యయంతో రైల్వేస్టేషన్ ఆధునీకరించారన్నారు. డబ్బు ఖర్చు పెట్టామంటే, చేసినట్టుగా కాకుండా స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా, చెంగాలమ్మ దేవాలయాన్ని ప్రాసస్త్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్లలో చాలాచోట్ల సింగిల్ లైన్ ఉన్న స్టేషన్లను డబుల్ లైన్‌గా, అవసరాన్ని బట్టి ట్రిపుల్ లైన్‌గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒకప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మ్యాచింగ్ ఫండ్‌తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవని, కానీ తరువాయి 4లో..

## సీఎం పర్యటనలో ప్రోటోకాల్ నిబంధనలు

# తప్పక పాటించాలి..!

### - జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప, పెన్ పవర్ మే 22 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. సికె.దిన్నె మండల పరిధిలోని పబ్బా పురం సమీపంలో బహిరంగ సభా స్థలం వద్ద, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల అమలుపై.. గురువారం జేసీ అదితిసింగ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే తరువాయి 4లో..

# గొడౌన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**వాకాడు, పెన్ పవర్ మే 22 :** వాకాడు నందు ఎం.ఎల్.ఎస్.పాయింట్ గొడౌన్‌ను గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలసి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్. వాకాడు నందు గల ఎం.ఎల్.ఎస్ పాయింట్ గొడౌన్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తో కలిసి గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వాకాడు నందుగల ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్ నుండి 3 మండలాలకు నిత్యావసర సరుకులు సరఫరా అవుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఎమ్ఎల్ఎస్ పాయింట్ నందు అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు, ఆరోపణలు రావడంతో ఆకస్మికతనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో గోదాములోని బియ్యం, పంచదార ఇతర సరుకులను పూర్తిగా పరిశీలించామని అలాగే రికార్డులను అన్నిటిని చూడడం జరిగిందని తెలిపారు. చాలా కాలంగా గోడౌన్లో నిల్వ వున్న కందిపప్పు గురించి వివరణ కోరగా వాటికి ప్రభుత్వం నుండి అనుమతి రాలేదని అందువల్ల స్టాక్ లో ఉన్నాయని గోడౌన్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు తెలియపరచారని తెలిపారు. ఈ క్రమంలో గోడౌన్ నందు అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నందున గోడౌన్ ఇన్చార్జి వెంకటేశ్వరరావు పై విచారణకు ఆదేశించామని విచారణలో పొరపాట్లు జరిగినవి అని రుజువు అయితే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# యోగ మన జీవన సరళిలో ఒక భాగం కావాలి

**చిత్తూరు, పెన్ పవర్, మే 22 :** సర్వరోగ నివారణగా యోగాను జీవితంలో ఓ భాగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో గల పివీకెఎన్ కళాశాల మైదానం నందు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు వరకు నిర్వహిస్తున్న యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్,చుడా చైర్మన్ కటారి హేమలత, డిఆర్ఓ కే మోహన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు కామెంట్స్... దేశం మొత్తం యోగా దినోత్సవం చేసుకుంటుం దని, దీనికి కారణం ప్రధానమంత్రి యోగా దినోత్సవంను నిర్వహించడమే... క్రమం తప్పకుండా తీసుకునే ఆహారం లాగానే యోగాను కూడా మన దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. మనిషి క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ముందు ముందు చాలా ఉపయోగాలు ఉంటాయి. ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగాను చేర్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని, చేసే పనులు చురుగ్గా చేయగలరన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించు కుంటామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి యోగ పై





అవగాహన ఉంచేందుకు యోగంద్ర కార్యక్రమాన్ని నెల ముందే ప్రారంభం చేస్తున్నామన్నారు. ఈ యోగేంద్ర కార్యక్రమంలో గ్రామ,మండల, జిల్లాస్థాయిలో ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన కల్పించడం లక్ష్యమన్నారు.

యోగ చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు యోగ అలవాటు చేసుకోవడం ద్వారా ప్రతి మనిషి జీవనశైలిలో ఒత్తిడి లు వంటివి ఉండవన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ప్రతి ఒక్కరూ ఒక నెలపాటు క్రమం తప్పకుండా యోగ చేయాలని సందేశం అందించారు. పోలీసుల శిక్షణలో భాగంగా యోగా పై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. యోగా చేయడం ద్వారా శరీరం ఫ్లెక్సిబుల్‌గా, చురుగ్గా ఉంటూ పనిలో ఒత్తిడిలు ఉండవన్నారు. చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చురుగ్గా సేవలను చేయడానికి గల కారణం యోగా. రాష్ట్రంలో విశాఖపట్నం నందు ఈ నెల 23న ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రి యోగ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రతిరోజు తన జీవనశైలిలో యోగాను ఒక భాగంగా చేసుకున్నారని, ముఖ్యమంత్రి ప్రతిరోజు వోకల్ యోగ చేస్తారని తెలిపారు. చుడా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేస్తే వారి పని భారం, ఒత్తిడి లకు గురికాకుండా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మనిషి ఆరోగ్యం వృద్ధి చేసుకోవాలంటే యోగ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి




**కర్నూలు, పెన్ పవర్ మే 22 :** మే 22 నుండి జూన్ 21వ తేదీ వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగాకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓను, డిఎఫ్ఓను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు..దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు మండల తరువాయి 4లో..

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

## బీజేపీ నేతల నాయకత్వంలో విశేష స్పందన



**ధర్మవరం, పెన్ మే 22 :** పవిత్ర హనుమాన్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కార్యాలయం వద్ద నుండి పేదింటి ఆంజనేయస్వామి ఆలయం దాకా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో ర్యాలీగా పాల్గొన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణ వ్యాప్తంగా ఆంజనేయుని జయజయ కారాలతో మార్మోగింది. ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాలతో పాటు భగవద్ధ్వజాలు, సంగీత బృందాలు, ధ్వజపత్రాలతో శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణ కలిగించాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాట్లాడుతూ, హనుమంతుడు భక్తి, శక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక. అటువంటి ఆదర్శాలను పాటిస్తూ ధర్మవరం ప్రజల కోసం మనం పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం, అనుసరణతో ధర్మవరం పట్టణాన్ని సాంస్కృతికంగా, అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, పోలీసు శాఖకు, ప్రజలకు బీజేపీ కృతజ్ఞతలు తెలుపుతుంది. శోభాయాత్రలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, గిరిరాజ్ నగేష్, జింక రామాంజనేయులు, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలోని లోపాలను సరిదిద్దండి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ మే, 22 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా అభిప్రాయ సేకరణపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వాట్సాప్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందులో జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజా అభిప్రాయ సేకరణ సంతృప్తికరంగా ఉందని కేవలం దైవ దర్శనం విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయం వెల్లిబుచ్చారన్నారు. అదే విధంగా ఆర్టీసీకి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు, 13 బస్టాండ్లు ఉన్నాయని సంబంధిత ఆర్టీసీ ప్రాంగణాలలో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడా మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా? అదేవిధంగా గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా ? అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నుండి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని బస్టాండ్లో సరిపడా టాయిలెట్స్, త్రాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే దీపం పథకం క్రింద ఇంటింటికి చేరవే గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా లేక? డెలివరీ బాయ్స్ అధికంగా వసూలు వస్తువులు చేస్తున్నారా? తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## తిరుమలలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు





**తిరుమల పెన్ పవర్ మే 22 :** హనుమజ్జయంతి సందర్భంగా గురువారం తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో, మొదటి ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద టీటీడీ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. బేడి ఆంజనేయ స్వామివారికి ఉదయం అభిషేకం సహా పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడు, అదనపు ఈఓ సి హెచ్. వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు. కాగా సాయంత్రం 3 గంటలకు మొదటి ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహం విగ్రహం వద్ద వేద మంత్రోచ్చారణలు మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు, అస్థానం వేడుకగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు ప్రతిపాదనలు రూపొందించండి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ మే 22 :** జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కుల్లూరు అభయారణ్య ఆంజనేయ స్వామిని దర్శించుకున్న టిటిడి చైర్మన్

**తిరుపతి పెన్ పవర్ మే 22 :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం కుల్లూరులోని ఆరామ మారుతి నిలయ అభయారణ్య ఆంజనేయ స్వామి వారిని టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు టిటిడి చైర్మన్ చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధర్ ఆహ్వానం మేరకు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు అభయారణ్య ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న టిటిడి చైర్మన్‌కు జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, పలువురు స్థానిక నేతలు స్వాగతం పలికారు.

## పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో రెజ్లింగ్ క్రీడాకారులకు సన్మానం

**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 22 :** పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నాయుడుపేట పట్టణంలో 6 మంది రెజ్లింగ్ క్రీడాకారులతో పాటు కోచ్ ఉదయ్ కుమార్‌ను పనబాక గంగ బాబు ఘనంగా సన్మానించారు. ఈనెల 17,18 తేదీల్లో చిత్తూరులో జరిగిన అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పనబాక సంతోష్, గుమ్మడిపూడి గ్రీష్మంత్,కాగితాల ముత్యాలయ్య,మేర్లపాక చరణ్, ఒంగోలు హాజరతయ్య, తొప్పాని రోహిత్ లు బంగారు పతకం సాధించారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో చండీగర్‌లో జరుగునున్న అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న వారికి గంగ బాబు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. రైలు ప్రయాణంలో వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించారు.

## బొజ్జల సుధీర్ రెడ్డి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 22 :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో వారిని కలసి శుభాకాంక్షలు తెలియజేయడం, జరిగింది. అనంతరం చీరల పంపిణి అన్నధాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొజ్జల రిషితమ్మ విచ్చేసి చీరల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, జనసేన నాయకులు కుమార్, మాధవ మహేష్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, కాపునాడు ఇన్చార్జ్ గరికపాటి చంద్ర, ఏర్పేడు మండల అధ్యక్షుడు రామిశెట్టి కిరణ్, కాపునాడు నాయకులు, పగడాల ప్రతాప్ ఈగల బాలాజీ, జనసేన నాయకులు ఢిల్లీ బాబు, సురేష్,రాఘువ, చింత రఘు, హుస్సేన్, ఉస్మాన్ బాషా, జనసైనికులు పాల్గొన్నారు.

## పిఎండిఎస్ సాగు చేసిన పొలాన్ని సందర్శించిన కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్




**దొరవారిసత్రం, పెన్ పవర్ మే 22 :** దొర వారి సత్రం మండలం లోని తల్లంపాడు గ్రామంలో పిఎండిఎస్ సాగు చేసిన పొలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సందర్శించారు. గురువారం తల్లంపాడు గ్రామంలో పి. యం. డి. ఎస్ పైరు 11 రకాల విత్తనాల్ని గోవర్ధన్ అనే రైతు పోలం లో వేయడం జరిగింది. వీటి వల్ల ఉపయోగాలని గ్రామ రైతులకు ఏపీ సీఎన్ ఎఫ్ డిపిఎం శ్రీ షణ్ముగం మరియు ఏడిఏ అగ్రికల్చర్ జి.అనిత వారు కలెక్టర్‌కి వివరించడం జరిగినది వీటిని వేసుకొని భూమి సారవంతం అవుతుందని తేమశాతం ఎక్కువ సమయం నిలుపుకుంటుందని తద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని గ్రామంలోని రైతులందరికీ కూడా వివరించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పియండిఎస్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 25 వేల ఎకరాలలో ఈ సంవత్సరం వేయించే విధంగా ప్రణాళిక సిద్ధపరచద్దపరచబడిందని తెలియజేయడమైనది. తల్లంపాడు గ్రామంలో గోవర్ధన్ వేసిన రెండు రకాల మినుము పంటను కూడా సందర్శించడం జరిగినది. గ్రామ రైతులు నెర్రి కాలవ బాగు చేసి గ్రామంలో ఉన్న 150 ఎకరాలకి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రైతులు కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగినది వ్యవసాయ శాఖ ద్వారా మరియు ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది ద్వారా పిఎండిఎస్ కిట్స్ రైతులుకి అందించి వారి పొలాల్లో వేసే లాగున చర్యలు చేపట్టాలని అధికారులకి సూచించడమైనది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ టన్నులు రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ వారు రైతులకు భరోసా ఇచ్చారు. ఆ తరువాత రైతులు వేసిన. పచ్చ రొట్టి పంటను పరిశీలించి రైతు పొలంలో పచ్చ రొట్టి విత్తనాలను రైతులతో కలసి పొలంలో వేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, దొరవారి సత్రం మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి , మండల గ్రామస్థాయి అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## 23 నుండి నుండి 28వ తేదీ వరకు శ్రీ కలిగిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జీర్ణోద్ధరణ అష్టబంధన సంప్రోక్షణ



**తిరుపతి పెన్ పవర్ మే 22 :** టిటిడికి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా కలిగిరి కొండ శ్రీ కలిగిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జీర్ణోద్ధరణ అష్టబంధన సంప్రోక్షణ మే 23 నుండి 28వ తేదీ వరకు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మే 23వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు ఆచార్యవరణం, మృత్సం గ్రహణం, అంకురార్పణ, వేదారంభం, హారతి జరుగనుంది. ఇందులో భాగంగా మే 24వ తేదీ ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు యాగశాల వాస్తు, అకల్మషహోమం, రక్షాబంధనం, సాయంత్రం 06 నుండి 8.30 గం.ల వరకు అగ్ని ప్రతిష్ట, కళాకర్షణ, ఉక్త హోమాలను నిర్వహించనున్నారు. మే 25వ తేదీ ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు పంచగవ్యాదివాసం, క్షీరాధి వాసం, యాగశాల వైదిక కార్యక్రమాలు, హారతి, సాయంత్రం 06 గం.ల నుండి 8.30 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, హారతి జరుగనుంది. మే 26వ తేదీ ఉదయం 09 గం.టల నుండి 12 గం.ల వరకు యాగ శాల వైదిక కార్యక్రమాలు, రత్నన్యాసం, ధాతున్యాసం, విమాన శిఖర స్థాపన, బింభస్థాపన, అష్టబంధన, ద్రహ్యారాధన సమర్పణ, హారతి, సాయంత్రం 06గం.ల నుండి 8.30 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమములు, హారతిని నిర్వహించనున్నారు. మే 27వ తేదీన ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, బింభవాస్తు, చతుర్ధశ నవకలశ స్థాపన, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, హారతి, సాయంత్రం 06 నుండి 8.30 గం.ల వరకు మహా శాంతి హోమాలు, పూర్ణాహుతి, మహాశాంతి తిరుమంజనం, శయనాది వాసం, హోత్ర ప్రశంసనము, విశేష హోమాలు జరుగనున్నాయి. మే 28వ తేదీన 05 గం.ల నుండి 06.15 గం.ల వరకు సుప్రభాతం, యాగశాల వైదిక కార్యక్రమాలు, మహాపూర్ణాహుతి, యంత్రదానం, కుంభ ప్రదక్షణ, ఉదయం 07 గం.ల నుండి 07.30 గం.ల వరకు కళావాహన, ఆరాధన, బ్రహ్మఘోష, యజమాన ఆశీర్వచనం, ఆచార్య బహుమానం, ధ్వజారోహణం, హారతి , సాయంత్రం 04 గం.ల నుండి 07 గం.ల వరకు కళ్యాణోత్సవం, తిరువీధి ఉత్సవం, ధ్వజావరోహణం జరుగనుంది.

## నవజీవన్ ఆర్గనైజేషన్-సి.సి-ఎపిశాక్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి,ఎయిడ్స్‌పై అవగాహన



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ బృందం వారు గురువారం వీధి నాటకాలు ప్రదర్శిస్తూ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఆర్.టి.సి బస్టాండ్, విన్నమాల ప్రాంతాల్లో వీధి నాటకాలు ప్రదర్శించి హెచ్.ఐ.విఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుందనే విషయాలను వివరించారు, అలాగే వ్యాధి ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి,ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స,కండోమ్ యొక్క ఉపయోగాలను, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017 పై ప్రజలలో మన సంస్కృతి కళాసంస్థ-రెడ్డప్ప బృందం వారు అవగాహన కల్పించారు. ఈ నవజీవన్ సి.సి ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు శ్రావణి,సాయి లక్ష్మి,ఎ.యన్.యమ్ జి.శ్రీలత, పి.ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం




**(3వ పేజీ తరువాయి)** ఇప్పుడు పలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వమే ఆయా రాష్ట్రాలలో చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలలో ఆర్థిక బాధ్యతను పూర్తిగా స్వీకరిస్తుందన్నారు. 2025 – 26 రాష్ట్రానికి రూ.9000 కోట్ల రైల్వే బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో రూ.50వేల కోట్ల రైల్వే బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపితో కలిసి అడుగులేస్తూ ఏపీకి డబుల్ ఇంజన్ సర్కార్‌ను తీసుకురావాలని తలంపుతో, ముందు చూపుతో నిర్ణయాలు తీసుకొని, నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కారణంగానే ఇన్ని వేల కోట్ల బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్‌కు రాగలుగుతోందన్నారు. అయితే ప్రభుత్వాలు వేలాది కోట్లు ఖర్చుపెడుతూ, నిర్మాణాలు చేపడుతున్నా సరే పన్ను కట్టే ప్రతి వ్యక్తి, ప్రజలు కూడా ఆయా ప్రభుత్వ నిర్మాణాల పట్ల బాధ్యతలతో మెలగాలని కోరుకుంటున్నానన్నారు. విద్యా వ్యవస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తూ, ఐటీ శాఖలో కొత్త నిర్ణయాలను అవలంబిస్తూ మరోవైపు పార్టీని నడిపిస్తున్న యువ, నవ అధినేత లోకేష్ కూడా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజాభిమానం చూరగొంటున్నారన్నారు. వైద్యురాలు, చదువుకున్న వ్యక్తి, ప్రజలతో మమేకం అవగల నాయకురాలుగా గుర్తించి విజయ శ్రీకి చంద్రబాబు అవకాశం ఇచ్చి మీకు ఎమ్మెల్యేగా పంపించారన్నారు. అలాంటి నాయకురాలిని ఉపయోగించుకుని మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకొనే అవకాశం ఈ ప్రజలకు దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టి, టెక్నాలజీకి ప్రతిబింబంగా హైదరాబాద్ అభివృద్ధి ఒక బీజంగా ప్రతిబింబిస్తుందన్నారు. ఇప్పుడు అదే ఆలోచనతో నిర్మితమవుతున్న అమరావతి ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక మణిమకుటంగా నిలవబోతోందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అశేష ప్రజానీకానికి, నాయకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, చెన్నై డివిజన్ రైల్వే డి.ఆర్.ఎం. బి.విశ్వనాథ్ ఈర్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్, ఆర్డిఓ కిరణ్మయి, రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

**(3వ పేజీ తరువాయి)** స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు. స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18వ తేది 3 ఫేజ్‌లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీంలు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు. కర్నూలు నగరంలో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డును గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్‌ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనలో ప్రోటోకాల్ నిబంధనలు తప్పక పాటించాలి




**(3వ పేజీ తరువాయి)** ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెడికల్ ఎమర్జెన్సీ, ఫైర్, విద్యుత్, పోలీసు, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

## బస్టాండ్‌లో ప్రయాణీకులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి

## టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ మే 22 :** బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను ఆదేశించారు. గురువారం సాయంకాలం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, పార్కింగ్ ను, హోటల్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హోటల్ కి వచ్చినవారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.. బస్టాండ్ లో ఉన్నటువంటి ప్లాట్ఫామ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న ప్రయాణికురాలుతో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించగా?? నంద్యాల కి వెళ్లాలని సమాధానం ఇస్తూ తనకి నంద్యాల వెళ్లే బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉంటుందని తెలియదని కలెక్టర్ కి వివరించారు.. చదువురాని ప్రయాణికుల కొరకు వారు వెళ్లాల్సిన బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉందని తెలియజేసే విధంగా ఒక మార్గదర్శకుని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టిసి ఆర్ఎం ను ఆదేశించారు.. అదే విధంగా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను సందర్శిస్తూ వాటర్ బాటిల్ పేరు కిన్లి కాకుండా కిన్స్ లీ ఉందని, వాటికి ఐఎస్ఐ మార్క్ ఉందా ? లేదా?? అనే విషయాలను వెరిఫై చేయాలని, ఒరిజినల్ లేదా డూప్లికేటా అని పరిశీలించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవో , అర్బన్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నోట్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫినాప్తలిన్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్, వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడూ నీళ్లు తాగరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో మైంటైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను, ఈఈ ని ఆదేశించారు. బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు.

# తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర....

## రైతులతో, ప్రాసెసింగ్ యూనిట్‌ల ప్రతినిధులతో సమావేశం



**చిత్తూరుపెన్ పవర్, మే 22 :** జిల్లాలో మామిడి బోర్డ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు చిత్తూరు జిల్లాలో అత్యధికంగా పండించే తోతాపురి మామిడి కి గిట్టుబాటు ధరకు సంబంధించి మామిడి రైతులతో, ప్రాసెసింగ్ కంపెనీల యజమానులతో చర్చ కార్యక్రమం నిర్వహించ గా చిత్తూరు పార్లమెంటు సభ్యులు,ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఉద్యాన పరిశ్రమల శాఖ సంచాలకులు డాక్టర్ కే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు,నగరి శాసనసభ్యులు గురజాల జగన్మోహన్,కె. మురళీ మోహన్, గాలి భాను ప్రకాష్,చిత్తూరు,తిరుపతి అన్నమయ్య జిల్లాల జాయింట్ కలెక్టర్లు జి .విద్యాధరి, శుభం బన్సల్ ఆదర్శ రాజేంద్రన్, చుడ చైర్పర్సన్ కటారి హేమలత లతో కలసి చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రాసెసింగ్ కంపెనీల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో మామిడి పంట సాగు అధికంగా ఉన్నదని ఇందులో ప్రధానంగా ప్రాసెసింగ్ కు అవసరమైన తోతాపురి రకం ఎక్కువగా పండించడం జరుగుతుందన్నారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మామిడి బోర్డ్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖలకు అందించడంతోపాటు కేంద్ర మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. రైతులు ప్రాసెసింగ్ కంపెనీల యజమానులు ఇద్దరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. యూరోపియన్ దేశాలలో మామిడి ఎగుమతికి సమస్య కలదని ప్రాసెసింగ్ కంపెనీల యజమానులు తెలుపగా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో సమస్య కలదన్నారు. యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేసే మామిడి గుజ్జు, జ్యూసులపై దిగుమతి సుంకం తగ్గింపునకు మినిస్టర్ ఆఫ్ కామర్స్ వారికి కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల కష్టాలు తెలిసిన వారని రైతుల కష్టం తీర్చే బాధ్యత ముఖ్యమంత్రి తీసుకుంటారన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి బోర్డ్ ఏర్పాటుకు కృషి చేస్తున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యాన శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ మామిడి గుజ్జు మరియు జ్యూస్ లపై జిఎస్టి ఎత్తివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. దీనితో పాటు యూరోపియన్ దేశాలలో వేస్తున్న దిగుమతి సుంకాన్ని తగ్గించే అంశాన్ని ముఖ్యమంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళు న్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి సీజన్ లో తోతాపురి రకానికి సంబంధించిన గిట్టుబాటు ధర విషయంలో రైతులు, ప్రాసెసింగ్ కంపెనీల సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. తోతాపురి మామిడి రకం నకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రైతులతో పాటు ప్రాసెసింగ్ పరిశ్రమల వారు కూడా పరిశ్రమలు నిర్వహించేందుకు అనుగుణంగా ఇద్దరికీ సామరస్యంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ తోతాపురి మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రాసెసింగ్ కంపెనీల యజమానులతో చర్చించి ముందుకు వెళ్దాం అన్నారు. పూతలపట్టు శాసనసభ్యులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. శాస్త్రీయ పద్ధతిలో మామిడిపై అధ్యాయనం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మామిడి సీజన్ వచ్చినప్పుడు మాట్లాడడం కాకుండా వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా కృషి. రాష్ట్ర ముఖ్యమంత్రి 2018 లో కూడా తోతాపురి మామిడికి మద్దతు ధర ప్రకటించారు. మామిడి రైతుల కష్టం వృధాగా పోదు. తమిళనాడు ప్రభుత్వం మామిడి రైతులకు మద్దతు ధర ప్రకటించే దిశగా చర్యలు చేపడుతుందన్నారు. ప్రాసెసింగ్ కంపెనీల యజమానులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని రైతులకు కంపెనీల వారు తోడుగా నిలవాలన్నారు. నగరి శాసనసభ్యులు మాట్లాడుతూ మామిడి రైతులు తోతాపురి రకం తో పాటు ఇతర వెరైటీల సాగుపై దృష్టి పెట్టడం లేదని ఆ దిశగా రైతులు ఆలోచించాలన్నారు. పండించే పంట ను ఎగుమతి చేసేందుకు ప్లాంట్ రేడియేషన్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా... రైతులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తోతాపురి రకానికి గిట్టుబాటు ధర



కల్పించాలన్నారు. మామిడి పంటను ప్రోత్సహించిన ప్రభుత్వం ఈ పంట మార్కెటింగ్ అంశంపై కూడా దృష్టి పెట్టాలని కోరారు. ఉపాధి హామీ పథకం ను మామిడి రైతులకు అనుసంధానం చేయాలని కోరారు. మామిడికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు దాని అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం పర్యవేక్షించాలన్నారు. ఈ పంట సాగుకు పెట్టుబడి ఎక్కువ అని రాబడి తక్కువ అని వర్షానికి పంట రాలిపోయిన రైతుల బాధ వర్ణనాతీతమన్నారు. మామిడి జ్యూస్ ను స్థానిక ఆలయాలలో అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి బోర్డ్ ఏర్పాటుకు అవసరమైన రోడ్డు కనెక్టివిటీ కలదని రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ... జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ కంపెనీలలో ఇప్పటికే ఎక్కువగా గుజ్జుకు నిల్వలో కలదని, మామిడి గుజ్జుకు డిమాండ్ తగ్గిందని ఇందుకు అనేక కారణాలు కలవని డొమెస్టిక్ మార్కెట్ లో వినియోగదారులు ఆలోచనపై ఈ అంశం ఆధారపడి ఉందని వినియోగదారులు ఎక్కువగా ఎనర్జీ డ్రింక్స్ పట్ల ఆకర్షితులు కావడం మామిడిలో షుగర్ లెవెల్స్ ఉన్నాయని ఉద్దేశంతో వీటి వాడకం తగ్గుతున్నదని ఈ అంశం ప్రాసెసింగ్ కంపెనీల వారిని ఆందోళనకు గురి చేస్తుందని చర్చ కార్యక్రమంలో తెలిపారు. దశల వారీగా కోతలు కోయడం ద్వారా ప్రాసెసింగ్ కంపెనీల వారు కూడా రైతులకు సరైన ధర అందించేందుకు అవకాశం కలగని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె .మోహన్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చిత్తూరు తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు మధుసూదన్ రెడ్డి,దశరథ రామి రెడ్డి,రవి చంద్ర బాబు, మామిడి రైతులు, ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగాకు అత్యధిక ప్రాధాన్యత...

- ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ మే, 22 :** మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగ ఆంధ్రా-2025 కార్యక్రమాలపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది అన్నారు. 2014లో ఐకారాజ్య సమితి అసెంబ్లీలో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ ప్రారంభ వేడుకను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు మిగతా వారికి శిక్షణా ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని... అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదీన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లుం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

# జూన్ 3 నుంచి అయోధ్యలో 'ప్రాణ ప్రతిష్ఠ' మహోత్సవం



**అయోధ్య : పెన్ పవర్ మే 22 :** అయోధ్య రామమందిరం నిర్మాణం జూన్ 5 నాటికి ముగుస్తుందని శ్రీ రామ్ జన్మభూమి నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు ఆలయంలో రామర్బార్ 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 5న జరిగే ఈవేడుకకు ఆధ్యాత్మిక పెద్దలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించడం లేదని స్పష్టం చేశారు.

# కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సన్మానించిన ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 22 :** కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సూళ్లూరు పేట నియోజకవర్గం జనసేన పార్టీకి ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను గురువారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రిని ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలకు ప్రభుత్వ రంగం సిద్ధం

**అమరావతి పెన్ పవర్ మే 22 :** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావడంతో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీల ప్రక్రియ వేగం పందుకుంది. అధికారుల పనితీరుపై సమగ్ర సమాచారం సేకరించిన ప్రభుత్వం, సమర్థుల్ని పదవుల్లో ఉంచాలనే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో దాదాపు 12-14 మంది ఎస్పీలు, 6 మంది డీఐజీలు బదిలీ అవుతారు. 4 మంది ఐజీలకు కీలక బాధ్యతలు అప్పగించనున్నారు. గుంటూరు, ఏలూరు రేంజ్‌లు, విశాఖపట్నం కమిషనరేట్‌లో మార్పులు జరగనున్నాయి. ఒక రిటైర్డ్ డీజీపీ బదిలీ ప్రక్రియకు కీలకంగా వ్యవహరిస్తుండగా, పోస్టింగ్‌లపై ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు, తమ ప్రభుత్వంలో సమర్థులకే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టమైన సందేశం ఇవ్వాలన్నదే సీఎం ఉద్దేశం.

# 24న 'డయల్ యువర్ ఈవో'

**తిరుమల పెన్ పవర్ మే 22 :** టిటిడి నిర్వహించే 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం మే 24వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావుకి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# చిట్టమూరు సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**చిట్టమూరు, పెన్ పవర్ మే 22 :** చిట్టమూరు సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖి చేసారు. గురువారం సాయంత్రం చిట్టమూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ జరుగుతున్న వసతి గృహం యొక్క మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, ఆర్ఓ త్రాగునీటి ప్లాంట్ లాంటి పనులను అన్నిటిని క్షుణంగా పరిశీలించారు. అన్ని పనులు నాణ్యతతో, లోపంలేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.నాసిరకం మెటీరియల్‌ను వాడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డుల పంపిణీ

## నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ భోగినేని కాశీ రావు

**సీతారాంపురం పెన్ పవర్-మే 22 :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ బోగినేని కాశి రావు గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈరోజు సీతారామపురంలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గోగినేని కాశీ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 4 వేల మంది సభ్యత్వ నమోదు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . సభ్యత్వ నమోదు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గం మూడో స్థానంలో నిలిచిందన్నారు.. క్రియాశీల సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల బీమా. 50 వేలు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అధినేత పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ కలిగిన నాయకుడని నిస్వార్థంగా ప్రజల కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు భోగినేని కాశీరత్తయ్య గాంధీ. నాగేంద్ర వెంకటేశ్వర్లు. కొత్త జగదీష్. తోట నవీన్ సుభాని తదితరులు పాల్గొన్నారు





జపాలి హనుమాన్‌కు టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించిన చైర్మన్ బీఆర్ నాయుడు

# రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన షేక్ కరీముల్లా



**శ్రీ కాళహస్తి/పెన్ పవర్/ప్రతినిధి/మే 22 :** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రియాంక గాంధీ సంఘటన్ కార్యాలయంలో మాజీ భారత దేశ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా క్రోవత్తులు వెలిగించి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సంఘటన్ ఆంధ్ర రాష్ట్ర ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా మాట్లాడుతూ భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశ ఐక్యత కాపాడాలన్న సిద్ధాంతమే నేడు అందరికీ ఆదర్శమని ఆయన చెప్పారు. మన భారత దేశ ఇన్ఫర్మేషన్ పరిజ్ఞాన పితామహుడుగా, టెలి కమ్యూనికేషన్ విప్లవంతో దేశాన్ని 21శతాబ్దంలోకి తీసుకెళ్లిన దర్శకుడు గా మన రాజీవ్ గాంధీ కి మాత్రమే సాధ్యమైందని అన్నారు .గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి దేశానికి సాంకేతిక విద్యను పరిచయం చేసిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీబుల్లా, షేక్ అన్సర్ ,షేక్ ఉమర్ ఫరూక్, షేక్ బాబు, షేక్ ఇస్మాయిల్, షేక్ బబ్లు, ఆర్ బత్తయ్య, షేక్ మునీర్, షేక్ మహబూబ్ బాషా, , షేక్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 22 :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , జన్మదిన సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ అధికారులు పండితులు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు వారి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి.

## ధర్మవరంలో హాకీ టర్ఫ్ ఏర్పాటు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధికి మరో మెట్టు

**ధర్మవరం పెన్ పవర్ మే 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారంతో ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి గారి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ మరియు ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఇది కేవలం ఒక క్రీడా మైదానం మాత్రమే కాదు. ఇది ధర్మవరం యువతకు అవకాశాల తలుపులు త్రాసే అరుదైన అవకాశంగా నిలవనుంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దూరదృష్టితో మరియు క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన మరియు ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ధర్మవరం యువతకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునే సదవకాశం లభించనుంది. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈ ప్రక్రియ దానికి మరో సాక్ష్యంగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, సర్వేర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, అరవింద్ గౌడ్, బి. గౌరి ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆనికాళ్లపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా యడవల్లి నారాయణరెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 22 :** చంద్రశేఖరపురం మండలంలోని ఆనికాళ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షుడిగా యడవల్లి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల మాధవ, బూత్ కన్వీనర్‌గా షేక్ అబ్దుల్ రహిమాన్ ను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా యడవల్లి నారాయణరెడ్డి మాట్లాడుతూ మాపై నమ్మకముతో పార్టీ బాధ్యతలను అప్పగించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి, మండల పార్టీ నాయకులకు, గ్రామ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇంచార్జి యన్ సి మాలకొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, యూనిట్ ఇన్చార్జీలు బత్తుల వెంకటాద్రి, చావా చంద్రశేఖర్, కోనంగి వెంకటకొండయ్య, షేక్ అక్బర్, మూరం జనార్ధన్ రెడ్డి, మునగల వెంకటేశ్వర్లు, చింతం నాగభూషణం, కామనబోయిన వెంకటస్వామి,రేనాటి వెంకటేశ్వర్లు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తనయుడికి మాస్టర్స్ డిగ్రీ ప్రధానం



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 22 :** కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుమారుడు భువనేష్ యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూజెర్సీలోని హెూబోకెన్‌లో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ పరిశోధనా విశ్వవిద్యాలయం స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పొట్టభద్రులయ్యాడు ఇంజనీరింగ్ మరియు సైన్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. బుధవారం ఈ సంస్థ 153వ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని హెూల్మ్‌డెల్‌లోని పి ఎన్ సి బ్యాంక్ ఆర్ట్స్ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ వేడుక జరిగింది. స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ నారిమన్ ఫర్వార్డిన్ ఈ డిగ్రీలను అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న తమ కుమారుడు భువనేష్‌ను అభినందించారు.

## మా సమస్యలను పరిష్కరించండి : ముఖ్యమంత్రికి వినతి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 22 :** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ( విలేజ్ హెల్త్ క్లినిక్లలో) పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరవధిక సమ్మె ఒంగోలు కలెక్టరేట్ వద్ద 24వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ తమ సమస్యలపై సీఎం న్యాయం చేయాలని సమస్యలను పరిష్కరించాలని వినూత్న రీతిలో అయ్యా సీఎం గారు మా సిహెచ్ఓ 'స్ వైపు చూడండి " అంటూ ప్రదర్శన చేశారు. గ్రామాలలో వైద్య సహాయం అందక గ్రామీణ ప్రజలు ఆర్ఎంపీల ను , 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం అలానే చూస్తూ ఉందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్రామీణ ప్రజలకు వైద్య సహాయం అందిస్తూ ఉంటారని అయినా గాని ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యలపై డిమాండ్లపై పరిష్కారం తీసుకాక పోవడం ఎటువంటి అడుగులు వేయకపోవడం చాలా శోచనీయం అన్నారు. వారు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి, నారా లోకేష్ లను ప్రభుత్వం ఉన్న అధికారులను కోరుతున్నామని తెలియజేశారు.

## తొట్టంబేడు మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- తొట్టంబేడు మండలం టిడిపి పార్టీకి కంచుకోట - పార్టీ నాయకులందరినీ కలుపుకొని నిర్ణయాలు తీసుకుంటాం**

**- తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు**



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి /మే 22 :** తొట్టంబేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని తొట్టంబేడు మండల అధ్యక్షుడిగా రావిళ్ల . మునిరాజు నాయుడు నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మునిరాజా నాయుడు బుధవారం ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిరాజ నాయుడు మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రాజకీయంలో ఉన్నప్పుడు నుండి ఆయనతోపాటు పని చేశానని ఆయన నీతి నిజాయితీతో కూడిన రాజకీయం చేశాడని దగ్గరుండి చూశానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలకు ఎక్కడ భంగం కలగకుండా చూస్తాన న్నారు. అదేవిధంగా అవినీతికి తమ పార్టీ వారైనా పాల్పడితే ఎవరిని క్షమించేది లేదని అన్నారు. మండలంలో అధికారులు పనితీరు బాగుందని ఒకరు ఇద్దరు అధికారులు పై తమకు ఆరోపణలు కూడా వస్తున్నాయని వాటిని కూడా సరి చేసే విధంగా చూస్తామని అన్నారు. మండలంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి దక్కే విధంగా కృషి చేస్తామన్నారు. తొట్టంబేడు మండలం టిడిపి పార్టీకి కంచుకోట అన్నారు. టిడిపి పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించే విధంగా చూస్తామన్నారు. తొట్టంబేడు మండలం లో ప్రస్తుతం ఏవైతే అభివృద్ధి పనులు జరగాల్సి ఉన్నాయో వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటిని పూర్తి చేసే విధంగా చూస్తామ న్నారు. బొజ్జల ఎటువంటి రాజకీయం చేశారో అదేవిధంగా చేస్తామని అన్నారు. తొట్టెంబెడు మండలంలో ఏపీఐఐసి భూముల్లో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

# యోగాంధ్ర 2025పై కలెక్టర్ సమీక్ష

**- యోగాంధ్ర విజయవంతమయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22 :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని.. యోగాంధ్ర-2025 మాసోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో "యోగాంధ్ర 2025" మాసోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. "యోగాంధ్ర 2025"పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఏఏ రోజు ఏఏ కార్యక్రమం నిర్వహించాలని, అందుకు చేపట్టవలసిన చర్యలపై గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు రుపొందించాలన్నారు. దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేయాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. అందులో భాగంగా జూన్ 18వ తేదీన 5 వేల మంది స్వయం సహాయక సభ్యులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా మే 26వ తేదీన.. జూన్ 2, 8, 15 తేదీల్లో జిల్లా లోని పర్యాటక ప్రదేశాల్లో కనీసం వేయి మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. యోగ పై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో 100మంది మాస్టర్ ట్రైనర్స్ ను, మండల స్థాయిలో 200 మంది ట్రైనర్స్ ను గుర్తించి జాబితాను రుపొందించాలని జిల్లా కలెక్టర్, ఆయుష్ శాఖ అధికారులను ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

జిల్లాలో యోగాంధ్ర-2025 మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమిం చాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్ హెచ్ జీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు.. మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగుసూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ - 2025"లో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ, అందుకనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి అశోక్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవాస్తవం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22 :** ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గత కొద్ది రోజులుగా ఒంగోలులోని ట్రిబుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల దృష్ట్యా ఈ అంశంపై ట్రిబుల్ ఐటీ క్యాంపస్ అధికారులతో గురువారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. దీనికి సంబంధించి అన్ని విషయాలు మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ ని రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ ఎస్ ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారు. కానీ ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోందని,అందువలనే రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ క్యాంపస్ కి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ఫైనల్ విద్యార్థులు యధావిధిగా ఇక్కడే కొనసాగుతారని తెలిపారు. విద్యార్థులు తల్లితండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని గత ప్రభుత్వం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కి భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి అని, కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం





**శ్రీకాళహస్తి/పెన్ పవర్/ప్రతినిధి/మే 22 :** సమాజంలో పిల్లల హక్కులు సంతోషకరమైన జీవనం గడిపేందుకు సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలంమల్లి మడుగు గిరిజన కాలనీ ,కొత్త వీరాపురం,వెదుళ్ళచెరువు గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మండల సమన్వయకర్త జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు భావితరాలకు సమాజంలో అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రులు పిల్లలకు ఆరోగ్యకరమైన సృజనాత్మక మైన స్థిరమైన మార్పును అన్ని స్థాయిలోనూ అందించాలని తెలిపారు, సాధికారికత గుర్తింపు ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం స్వీయ బాధ్యత సమగ్ర అభివృద్ధి నాయకత్వంపై నైపుణ్యాలను పెంపొందించడం సానుకూల దృక్పథం సమస్యల పరిష్కారం నిర్ణయం తీసుకోవడం సృజనాత్మకత గురించి వివరించారు. ఏర్పేడు మండలం సమన్వయకర్త శిరీష మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో అనేక సవాళ్లు పిల్లల ప్రాథమిక అవసరాలు ఆహారం దుస్తులు విద్య అందించడం వైద్యం భద్రత పిల్లలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడం భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల పాత్ర సమాజంలో మారుతున్న పరిస్థితులు అనుకూలంగా తీర్చిదిద్దాలని స్నేహితులతో స్వేచ్ఛ పిల్లల హక్కులను అర్థం చేసుకోవడం విమర్శనాత్మకత ఆలోచన యాక్టివ్ క్రిటికల్ థింకింగ్ అవగాహన విద్యపై వారి నిర్ణయానికి పెద్దలు మద్దతు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, మారుతున్న కాలానుగుణంగా పెద్దలు కూడా తమ నిర్ణయాన్ని మద్దతు తెలిపారు.

## ఎమ్మెల్యేలు ఉగ్ర, నజీర్ అహ్మద్‌కు ఘనసత్కారం



**పీసీపల్లి, పెన్ పవర్ మే 22 :** పెదఅలవల పాడు పంచాయతీ పరిధిలోని పాలేటి గంగ దగ్గర ఉన్న 36 అడుగుల అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నుండి వరుసగా మూడు రోజులు జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు . ఎడ్ల పోటీలను తిలకించేందుకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమద్ నజీర్ అహ్మద్, సాప్ చైర్మన్ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని కార్యనిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పిలిచిన వెంటనే ఆహ్వానాన్ని మన్నించి వచ్చినం దుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్, పోతవరం సర్పంచ్ రావి రాజా, అలవలపాడు మాజీ సర్పంచ్ వడ్డెంపూడి శ్రీను, శ్రీ అభయాంజనేయ దేవాలయ చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య ,కొంపల్లి అర్జున్, కొంపల్లి మధు ,కాటన్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలిది మాలకొండయ్య , ఏనుగంటి సోమయ్య, గుడె నాగేశ్వరరావు, వేమూరి సుబ్బారావు, రావి నాగేశ్వరరావు, రావి రవి తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 22 :** స్థానిక వలేటివారిపాలెం పంచాయతీలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణముఖ శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం హనుమంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, వలేటి మధు, పరిటాల భాస్కర్, గుత్తా కొండయ్య, వలేటి నరసింహం, గుత్తా మధు ఉన్నారు.









కుల్లూరు అభయారణ్య ఆంజనేయ స్వామిని దర్శించుకున్న టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు

# మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

**హైదరాబాద్ పెన్ పవర్:** :మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని ఋుదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు.మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

**మోడీ ప్రశంస**

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు



**హైదరాబాద్ పెన్ పవర్:** పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. నెం. 132/2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 SGTs, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన G.O.Ms. నెం. 13 ను దృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. II), రిజిస్ట్రార్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పల్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/ యూజర్ ఇంటర్ఫే (UI) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# కొణతాల, మండలి మౌనమేలా...

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్



**హైదరాబాద్ పెన్ పవర్:**

వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధిచిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

# పసుపు దండు ప్రక్షాళన...

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

# కుంకీ ఏనుగుల రాక


**రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం**

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆపరేషన్ కుంకీ ఏనుగులు పూర్తైంది. అడవి ఏనుగుల దాడులతో ఇబ్బందులు పడుతున్న ఏపీ రైతులకు ఇక ఊరట లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించి.. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. బెంగళూరులోని విధానసౌదలో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించింది. వాస్తవానికి ఆరు కుంకీ ఏనుగులను అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. రెండు ఏనుగుల ఆరోగ్య కారణాల రీత్యా తొలి విడతగా నాలుగు కుంకీ ఏనుగులను అప్పగించారు. మరో విడతలో మరో రెండు కుంకీ ఏనుగులను అప్పగించనున్నారు.కర్ణాటక ప్రభుత్వం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే నాలుగు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించింది. వీటిని పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలిస్తారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.కుంకీ అనేది పర్షియన్ పదం నుంచి వచ్చింది. కుమక్ అనే పర్షియన్ పదం నుంచి కుంకీ ఉద్భవించింది. కుమక్ అంటే పర్షియన్‌లో సాయం అని అర్థం. బెంగాల్ నుంచి తమిళనాడు వరకూ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో కుంకీ ఏనుగుల వినియోగం ఎక్కువ.ఏపీలోని సరిహద్దు ప్రాంతాల్లో గజరాజుల సంచారం ఎక్కువ. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు వంటి జిల్లాలలో ఏనుగుల సంచారం అధికం. అడవి ఏనుగులు గుంపులు గుంపులుగా అడవిలో నుంచి వచ్చి పంట పొలాలపై పడి నష్టం కలిగించే ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఊర్లల్లోకి కూడా ప్రవేశించి దాడులు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసుకుంటున్నాయి. గడిచిన 20 ఏళ్లుగా ఈ సమస్య ఏపీ సరిహద్దు ప్రాంతాల వాసులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కుంకీ ఏనుగులను ఏపీకి అప్పగించేలా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి కుంకీ ఏనుగులు ఏపీకి వస్తున్నాయి.అడవి ఏనుగులను అడ్డుకుని, తరిమికొట్టేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఎక్కడైనా అడవి ఏనుగుల గుంపు దాడికి దిగితే.. కుంకీ ఏనుగులను అక్కడ రంగంలోకి దింపుతారు. ఏనుగుల గుంపును అడ్డుకోవటంలో, వాటిని తరిమికొట్టడంలో కుంకీ ఏనుగులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గాయపడిన, లేదా అడవిలో ఎక్కడైనా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారు.


**మగ ఏనుగులనే కుంకీలుగా ఎందుకు?**


కుంకీ ఏనుగులుగా సాధారణంగా మగవాటినే ఎంపిక చేస్తారు. మగ ఏనుగులు మాత్రమే అడవిలో ఒంటరిగా తిరుగుతుంటాయి. అలాగే కుంకీ ఏనుగులుగా వ్యవహరించాలంటే బలంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. భారీ వస్తువులను మోసే పనులకు, అటవీ ప్రాంతాలలో రవాణాకు వీటిని ఉపయోగిస్తారు. దీంతో బలంగా ఉండే మగ ఏనుగులను మాత్రమే చిన్నప్పుడే కుంకీ ఏనుగులుగా ఎంపిక చేసి.. కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మాత్రమే కుంకీ ఏనుగులుగా ఆపరేషన్ల కోసం ఉపయోగిస్తారు. మదపుటేనుగులను అడ్డుకుని అడవిలోకి తరిమికొట్టేందుకు వీటిని ప్రత్యేక శిక్షణ ఇస్తారు.మనుషుల ఆదేశాలను కచ్చితంగా పాటించేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. మాహుత్ (ఏనుగు సంరక్షకుడు) ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని ఈ కుంకీ ఏనుగులు పనిచేస్తాయి. ఈ ఏనుగులు మనుషులతో సన్నిహితంగా ఉంటాయి. అలాగే ఇతర ఏనుగులతో కూడా సామరస్యంగా కలిసిపోతాయి. సాధారణంగా ఆసియా ఏనుగులను కుంకీ ఏనుగులుగా ఎంపిక చేస్తుంటారు. అయితే మగ ఏనుగులు “మస్త్” అనే హార్మోనల్ దశలోకి వెళ్లినప్పుడు చాలా ఆక్రోశంగా మారతాయి. ఈ సమయంలో అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ సమయంలో వాటికి శిక్షణతోపాటు నిగ్రహించడానికి అనుభవజ్ఞులైన మహత్‌లు అవసరమవుతారు










On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com